ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
శనివారం 27 జనవరి 2024




జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే



కౌటాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ హేమంత్ బోర్కడే




ప్రసంగిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్, జనవరి 26: జిల్లా సమగ్రాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని డిసెంబరు 9న ప్రారంభించామన్నారు. జిల్లాలో ప్రతిరోజు సుమారుగా 17,150 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వరకు ఉచిత వైద్యసేవలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా ఎంపిక చేసిన ఆసుపత్రులలో 1672 రోగాలకు వైద్యం అందించే దిశగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జిల్లాలో 8ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రజలనుంచి 1,62,412దరఖాస్తులను స్వీకరించామన్నారు. ప్రజపాలనలో భాగంగా అన్నివర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా ఎంపిక చేసి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతుందన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణ, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఎస్పీ సురేష్‌కుమార్, ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు, ఆర్డీవో కదం సురేష్, జడ్పీటీసీలు అరిగెల నాగేశ్వర్ రావు, కోవ అరుణ, ఎంపీపీ మల్లిఖార్జున్, సింగిల్ విండోచైర్మన్ అలీబీన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకురాలు సరస్వతీ, ఆయాశాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: గణతంత్ర వేడుకలను శుక్రవారం జిలా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రె వాల్, ఆర్ఎంపీ, పీఎంపీ సంఘ భవనంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, శ్రీచైతన్య కళాశాల, ట్రినిటి పాఠశాలల్లో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, స్పెషల్‌క్లాస్ సబ్‌జైలులో జైలర్ ప్రేంకుమార్, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఈఈ పి ప్రభాకర్, పీఆర్ సబ్‌డివిజన్‌లో డీఈఈ కృష్ణ, మిషన్ భగీరథలో ఈఈ వెంకటపతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ భవనంలో సంఘం అధ్యక్షుడు కర్ణగౌడ్, పొట్టిశ్రీరాములు చౌక్‌లో వాసవీక్లబ్ అధ్యక్షుడు శంకర్ జెండాలను అవిష్కరించారు.

కెరమెరి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షరీఫ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్, గ్రామ పంచాయతీలో సర్పంచ్ బయ్యాన బాయి, పోలీసుస్టేషన్‌లో ఎస్సై విజయ్, ఐఏపీ కార్యాలయంలో ఏపీఎం జగదీష్, జడ్పీ పాఠశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ జెండాలను ఎగుర వేశారు.

తిర్యాణి: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో తిరు మలేష్, అంబేద్కర్ కార్యాలయంలో అధ్యక్షుడు రాజయ్య, ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు షేక్, సహకార సంఘం లో చైర్మన్ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగుర వేశారు.

జైనూర్: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని ఆశ్రమోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల జెండాను ఎగుర వేశారు. గ్రామాల్లో సర్పంచులు జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రభుదయ, పోలీసు స్టేషనులో ఎస్ఐ సందీప్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుపతి జెండాను ఎగుర వేశారు.

సిర్పూర్(యు): మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో మధుసుదన్, ఎంఈవో కుడ్మేత సుధాకర్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని స్వప్న, తదితరులు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

వాంకిడి: మండల తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రహీమోద్దిన్, మండలపరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీ డీవో శివకుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మిలింద్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో రిబ్కా, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాస్, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ మహేశ్వర్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి వినయ్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్ జాతీయ పతా కాలను అవిష్కరించారు. అయా కార్యక్రమాల్లో ఎంపీపీ ముండె విమలా బాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచు బండె తుకారాం పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో గాంధీచౌక్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వార్ల తిరుపతి, ఎన్టీఆర్ చౌక్‌లో టీడీపీ ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంటు కన్వీనర్ గుళ్లపల్లి ఆనంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజయ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేష్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కరుణాకర్, సీఐ కార్యాలయంలో సీఐ బుద్దెస్వామి జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయజెండాను ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణ వేశారు.


సిర్పూర్(టి)లో

రెబ్బెన: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సమీర్‌ఖాన్, సీఐ కార్యాలయంలో సీఐ నరేందర్, ఎస్సై కార్యాలయంలో ఎస్సై చంద్రశేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రాజకుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుజిత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ ఇమ్రాన్ తదితరులు జాతీయ జెండాను ఎగరవేరేశారు.

చింతలమానేపల్లి: మండలంలోని తహసీల్దార్ కార్యా లయంలో తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ నానయ్య, గ్రామ పంచాయతీలో ఎంపీవో సుధాకర్‌రెడ్డి, గాయత్రి విద్యాలయంలో కరస్పాండెంట్ శ్రీధర్, పోలీసుస్టేషన్‌లో ఎస్సైసురేష్, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు.

బెజ్జూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండాలు రెపరెప లాడాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూమే శ్వర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రోజారమణి, పోలీసుస్టేషన్‌లో ఎస్సైవిక్రం, వ్యవసాయసహకార సంఘంలో చైర్మన్ ఓంప్రకాష్, పీహెచ్‌సీలో డాక్టర్ అవినాష్, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్‌అధికారి దయాకర్, తదిత రులు జెండాలను ఆవిష్కరించారు. ఆశ్రమ పాఠశాల, జడ్పీ పాఠశాలలో విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

వేడుకల్లో అపశ్రుతి..

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శుక్రవారం బెజ్జూరు మంల కేంద్రంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రోజా రమణి జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. అనంతరం గమనించి జెండాను దించి సరి చేసి ఎగురవేవారు.

దహెగాం: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ కవిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజే శ్వర్‌గౌడ్, సహకార కార్యాలయంలో చైర్మన్ తిరుపతిగౌడ్, ఐకేపీలో ఏపీఎం చంద్రశేఖర్, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సి పాల్ అమేరందర్, గ్రామపంచాయతీలో సర్పంచ్ పుష్ప లత, కేజీబీవీలో ఎస్‌వో రిజ్వానా, పోలీసు స్టేషన్‌లో ఎస్సై సనత్‌కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

పెంచికలపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సుజాత, వ్యవ సా యశాఖ కార్యాలయంలో ఏఈవో శ్రీవిద్య, అటవీశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో సుధాకర్, జడ్పీ పాఠశాలలో ప్రదానోపాధ్యాయురాలు విజయ నిర్మల, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జెండాలను ఎగర వేశారు.

సిర్పూర్(టి): సిర్పూర్(టి) గ్రామ పంచాయతీలో సర్పంచ్ తఫీమా పర్వీన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సువర్ణ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మధులత, ఏఈవో కవిత, ఐకేపీలో ఏపీఎం దుర్గయ్య, న్యాయస్థానంలో న్యాయమూర్తి అజయ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ కళాశాల, పాఠశాలలు, కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయజెండాలను ఎగుర వేశారు. ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ట్రాక్టర్‌లో చంద్ర యాన్-3 రాకెట్ నమునాతో ర్యాలీ నిర్వహించారు.

కౌటాల: కౌటాల గ్రామపంచాయతీలో సర్పంచ్ మౌనీష్, పశువైద్యశాలలో వైద్యాధికారి శ్రీకాంత్, పీఏసీఎస్‌లో డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ మాంతయ్య, ఎంఆర్ సీలో ఎంఈవో సోమయ్య, రైతువేదికలో ఏవో రాజేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ విశ్వనాథ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీపాల్, ఏడీఈ కార్యాలయంలో ఏడీఈ రాజేశ్వర్, పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై దేవిసింగ్, టీజీబీలో అకౌంటెంట్ రాజేష్ జాతీయ జెండాలను ఎగుర వేశారు.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే


కలెక్టర్‌కు గౌరవ వందనం సమర్పిస్తున్న పోలీసులు


కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి


డీపీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్


కాగజ్‌నగర్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు



కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు


కాగజ్‌నగర్‌లో జెండా ఎగుర వేస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, తిర్యాణిలో జెండాను ఎగుర వస్తున్న తహసీల్దార్ ప్రహ్లాద్, పెంచికలపేటలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ సుజాత, కౌటాలలో జెండావందనం చేస్తున్న అధికారులు, విద్యార్థులు

ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీతలు వీరే..


అవార్డు స్వీకరిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఒమర్ హుస్సేన్



ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఆయాశాఖలకు చెందిన పలువురికి కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఎస్పీ కె సురేష్‌కుమార్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ, ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రశంసా పత్రాలను అందజేశారు. అవార్డులు అదుకున్న వారిలో.. **జిల్లాశాఖ అధికారులు:** దాసరి వేణు(అదనపుకలెక్టర్), కదం సురేష్ (ఆర్డీవో, ఆసిఫాబాద్), ఎం సురేందర్(డీఆర్‌డీవో), ఆహ్మద్ ఒమర్‌హుస్సేన్(డీపీవో),రవిందర్(సీపీవో), గౌతంరాజ్ (ఈ-డిస్ట్రిక్ మేనేజర్)లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. . **రెవెన్యూశాఖ:** రఫతుల్లా(ఏవో), ఎంమధుకర్, ఎండీ రియాజ్‌ఆలీ (సూపరింటెండెంట్లు), వి ప్రమోద్(డీఏట), కె రమేష్, ఎండీ రహీమోద్దిన్, టి కిరణ్, ఆర్ శ్రీనివాస్ (తహసీల్దార్లు), మస్కూర్‌ఆలీ, జాదవ్ జితేందర్, సిడాం పోచయ్య, డి శ్రీనివాస్, జి ఊర్మిళ, దుర్గం శ్రావణ్‌కుమార్, కె రఘునాథ్‌రావు, బి రాంలాల్, పి సరిత(డీటీలు), ఆర్ జయరాం(డిప్యూటీ ఐవోఎస్), సీహెచ్ వివేక్, సిడాం జుగాది రావు, డి శృతి, ఎంఏ ఖాలీక్, ముబీన్, అబ్దుల్ మజీద్ (ఆర్ఐలు), జె రమేష్, ముసావీర్ హుస్సేన్, ఎండీ జాఫర్ ఆహ్మద్(సీనియర్ అసిస్టెంట్లు), దుర్గం ప్రశాంత్, జె కేదారి, బానేష్(జూనియర్ అసిస్టెంట్లు) వెంకటి(రికార్డు అసిస్టెంట్), డి రవికాంత్, యు రాజశేఖర్, జిలానీ(హౌస్ హోల్డింగ్ పర్సన్స్), టాకిరే భీంరావు, ఎండి వసీం, శ్రీరాం సాయిశ్రుజన్, యాసీన్, రాము, కుమార్, కార్తీక్(కంప్యూటర్ అపరేటర్లు), సాయికృష్ణ (ఎస్బీఎం ఎంఐసీ కోఆర్డినేటర్) డి శ్రీకాంత్(ఎన్ఐసీ ఇన్‌ఛార్జీ), రాజ్‌కుమార్(ఎన్ఐసీఅపరేటర్), రవి, సలీం (డ్రైవర్లు), వి లక్ష్మీ, సిహెచ్ రాంచందర్, జి ప్రవీణ్, జగదీష్ (అఫీస్ సబార్డినేట్స్). **పోలీస్ శాఖ:** అల్లం నరేందర్(సీఐ), ఎ సోనియా, ఎం ప్రవీణ్, ఎం తేజస్వీని(ఎస్సైలు), ఎ సాయిబాబా(ఏఎస్సై), జె బాబురావు, పి అడెల్లు(హెడ్ కానిస్టేబుళ్లు), పిదుర్గప్రసాద్, ఎస్‌కెనయిం, ఎంప్రభుదేవ్ (కానిస్టేబుళ్లు), ఉత్తం (హోంగార్డు). **పశుసంవర్థకశాఖ:** డాక్టర్ బి రాకేష్(వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పెంచికల్‌పేట), ఎండి రియాజ్(సీనియర్‌అసిస్టెంట్), ఎస్ ప్రభుకుమార్ (వెటర్నరీ అసిస్టెంట్). **పౌరసంబంధాల శాఖ:** జి రమేష్ (టైపిస్ట్), సిహెచ్ వెంకటేశ్వర్(ఫొటో గ్రాఫర్). **శాంతి కమిటీ:** అబ్దుల్‌ఫయాజ్, తాటిపెల్లి అశోక్, సయిద్ టీన్ మోసిన్, అనార్తం తిరుపతి(ఆసిఫాబాద్) ఎండీ ఇస్రార్ ఆహ్మద్, ఎండీ ఇమాముద్దీన్, దాసరి శివకుమార్‌గౌడ్, శివకుమార్(కాగజ్‌నగర్). **షెడ్యూల్ కులాలశాఖ:** ఎస్‌శేష గిరిరావు (సీనియర్ అసిస్టెంట్), ఎస్ శ్రీనివాస్(జూనియర్ అసిస్టెంట్), సత్యజీత్ మండల్(సీనియర్‌అసిస్టెంట్), ఎస్ జయశంకర్(హెచ్‌డబ్ల్యూఓ), పి సత్యనారాయణ(ఆఫీస్ సబార్డినేట్). **విద్యుత్‌శాఖ(టీఎస్‌ఎన్‌పీడీసీఎల్):**డి అజయ్‌కుమార్(సబ్ ఇంజనీర్), బి సురేష్‌బాబు, పి శ్రావణ్‌కుమార్, బి పురుషోత్తం (జూనియర్‌లైన్‌మెన్లు), అబ్దుల్ ఆలం, కమలాకర్(లైన్ ఇన్‌స్పెక్టర్లు), ఎం రాజేందర్, పి వెంకటేష్, టి మహెందర్ (సీనియర్ అసిస్టెంట్లు). **బీసీ సంక్షేమశాఖ:**ఎన్ గంగాధర్(జూనియర్ అసిస్టెంట్). **మైనార్టీశాఖ:** ఎండీ తౌషిఫ్. **గిరిజన సంక్షేమశాఖ:** బి సుధాకర్. **జిల్లా పరిషత్:** ప్రసాద్(ఎంపీడీవో), ఎస్ సుధాకర్‌రెడ్డి (సూపరింటెండెంట్), బి సదాశివ్ (సీనియర్‌అసిస్టెంట్), సయ్యద్‌అబుజార్(జూనియర్ అసిస్టెంట్), వి దీపక్‌రావు(టైపిస్ట్), గుండా శంకర్ లింగం (రికార్డు అసిస్టెంట్), ఆహ్మద్ పాష, కె సుభాష్, ఎ లక్ష్మి బాయి (అఫీస్ సబార్డినేట్స్). **జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ:** బి శ్రీనివాస్(అడిషనల్ డీఆ ర్డీవో), టి చంద్రయ్య(ఏపీఓ), కె అంజనేయులు(పీవో పీఎంకె ఎస్‌వై), షేక్ ఆహ్మద్(టీఓ), శ్రావణ్(టీఏ), మోసిన్ బిన్ అహ్మద్(ఈసీ). **డీఆర్‌డీఏ (సెర్ప్):** పి మహితకుమారి, జాడి దుర్గయ్య (ఏపీఎంలు), ఎ స్వరూప, జంగుబాయి(మండల సమైఖ్య), జి మురళీమోహన్(కంప్యూటర్ అపరేటర్), అర్క బాను, జాడీ ఇందు(వీఓఏలు). **ఆయూష్ విభాగం:** డాక్టర్ వై సుజాత, డాక్టర్ వి నాగరాజ్ (మెడికల్ అఫీసర్స్). **వ్యవసాయశాఖ:** ఎస్ కృష్ణరెడ్డి(ఏడీఏ టెక్నికల్), బి నరేష్, సిహెచ్ స్రవంతి, జి ఘనశ్యాం, డి లావణ్య(ఏఈఓలు), డాక్టర్ జి ప్రియ దర్శిణి, డాక్టర్ బి సతీష్‌కుమార్(కెవికే, బెల్లంపల్లి). **బ్యాంకు:** జి నర్సింహస్వామి, మేనేజర్, టీజీబీ, కౌటాల. **మిషన్ భగీరథ:** టి శైలేందర్(ఏఈ), ఎ రాజశేఖర్(ఏఈ), యు రవిందర్(ఏటీవో), సయ్యద్ ఇమాముద్దీన్(అఫీస్ సబార్డినేట్). **టీఎస్ ఆర్టీసీ:** కె జె రావు(కండక్టర్), ఎంఎ రషీద్(మెకానిక్), విబి రావు(ఏడీసీ), జి తిరుపతి(డ్రైవర్). **ప్లానింగ్:** ఎం శ్రీపద(డీప్యూటీ ఎస్‌వో), సిహెచ్ తిరుపతి (ఎంపీఎస్‌వో). **గనులశాఖ:** వి చంద్రకళ(రాయల్టీ ఇన్‌స్పెక్టర్). **కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్:** జి సమ్యూల్ మథ్యూస్(అసిస్టెంట్ రిజిస్ట్రార్). **వైద్యవిధాన పరిషత్:** వందన(ఏఎన్‌ఎం), శ్రీదేవి(హెడ్‌నర్స్) ఎం లక్ష్మన్(అఫీస్ సబార్డినేట్). **సర్వేఅండ్‌ల్యాండ్‌రికార్డ్స్:** బి శశికళ(జూనియర్ అసిస్టెంట్).**రోడ్లు భవనాల శాఖ:** టి లక్ష్మీనారాయణ(డీఈఈ), డి నగేష్(ఆఫీస్ సబార్డీనేట్). **ఉద్యానవనశాఖ:** ఎంఏ అబ్దుల్ నదీం(హార్టికల్చర్ అధికారి), ఎం సోము(టెక్నికల్ అసిస్టెంట్). **ఇంటర్ విద్య:** పి శ్రీదేవి(ప్రిన్సిపాల్), చంద్రయ్య(లెక్చరర్), జె కమల (సీనియర్ అసిస్టెంట్). **హెల్త్ అండ్ మెడికల్:** డాక్టర్ కౌషర్ ఫాతీమా(మెడికల్ అఫీసర్), జ్యోతి(ఏఎన్‌ఎం), సోంబాయి(ఆశ). **ఎస్సీ కార్పొరేషన్:** ఎస్ శ్రీనివాస్ (జూనియర్ అసిస్టెంట్). **నీటిపారుదలశాఖ:**ఆర్ తిరుపతి (డీఈఈ), ఎండి సిద్దిక్ అలీ(డివిజన్‌అకౌంట్ అధికారి), బాబుల్‌చంద్ర మండల్ (సీనియర్ అసిస్టెంట్). **రవాణశాఖ:** జె అరుణబాయి(అడ్మినిస్ట్రేటివ్ అధికారి), బి మోహన్‌గౌడ్(ఏఎంవీఐ). **మత్స్యశాఖ:** జి వసంత. **పంచాయతీరాజ్ శాఖ:**పి సురేష్‌బాబు(డీఎల్‌పీవో), టి రమేష్‌రెడ్డి(ఎంపీవో), సిహెచ్ రుషి, అరీఫ్ ఆహ్మద్(డీస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్ ఈ పంచాయతీ), ఎండీ వాజీద్ పాషా, పి భీంరావ్, జి శ్రీలత, ఎం ఉదయ్‌రాం ప్రసాద్, సోయం దేవ్‌రావు, సిహెచ్ మధుకర్, బి స్రవంతి, ఎం దినేష్‌కుమార్, జె గురుదాస్, ఎస్ సాయికృష్ణ, టి కృష్ణమూర్తి, డి సుమలత, ఎండి ఆసీఫ్‌అలీ, ఆర్ లక్ష్మి, కుషియుద్దీన్(పంచాయతీ కార్యద ర్శులు), మెస్రం చిన్ను, సిహెచ్ లక్ష్మి, మోరె సంధ్యరాణి, కె రామయ్య(మల్టీ పర్పస్ వర్కర్స్). **కఠినసేవా పథకాలు:** సిహెచ్ రాణాప్రతాప్(సీఐ, డీఎస్‌బీ), దీకొండ రమేష్(ఎస్సై), ఎం మహెందర్‌రెడ్డి(ఏఎస్సై) బి రమేష్, ఎండి జాఫర్ సాదిక్, నసీరుల్లాఖాన్, గోకుల్ రాథోడ్, బి రమేష్ (హెడ్ కానిస్టేబుళ్లు).



ఎమ్మెల్సీగా కోదండరాం

నియామకంపై హర్షం

నెన్నెల, జనవరి 26: ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియామకంపై ఆయన స్వగ్రామం జోగాపూర్‌లో గ్రామస్థులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. కోదండరాంకు ఫోన్ చేసి అభినందించారు. తెలంగాణ ఉద్యమ సారథికి కాంగ్రెస్ హయాంలో సముచిత స్థానం లభించిందని మండల జేఏసీ కన్వీనర్ టి రణవీర్ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నోజు శంకరయ్య పేర్కొన్నారు. కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలని వారు ఆకాంక్షించారు.

బాధిత కుటుంబానికి చేయూత

దండేపల్లి, జనవరి 26 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాత్కాలిక అటెండర్‌గా పనిచేసిన జిల్లాపెల్లి నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయనది నిరుపేద కుటుంబం కావడం, ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రూ.30వేలు, మృతుడు నర్సయ్య బాల్య మిత్రులు (1990-91) పదో తరగతి బ్యాచ్ మిత్రులు రూ. 10వేలను అతని కుమార్తె వైష్ణవి పేరున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీసగోని శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు కలిసి నర్సయ్య కూతురు వైష్ణవికి అందజేసి ఔదార్యం చాటుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


జిల్లా కేంద్రంలో గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్, లక్షెట్టిపేటలో గౌరవ వందన స్వీకరిస్తున్న జడ్జి

ఏసీసీ, జనవరి 26: పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. టీఎన్‌జీవో భవన్‌లో జిల్లా అధ్యక్షుడు శ్రీహరి జాతీయపతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.

జన్నారం: కలమడుగు, జన్నారంలోని పాఠశాలల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు. ప్రిన్సిపాల్ సతీష్‌గౌడ్, ఏనుగు సుభాష్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ట్రస్మా రాష్ట్రఅధ్యక్షుడు శేఖర్‌రావు పాల్గొన్నారు. తహసీల్దార్ వేణు గోపాల్, ఎంపీడీవో అరుణరాణి, సర్పంచు జక్కు భూమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్‌అలీ, ఎస్‌ఐ సతీష్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఉత్తమఅధికారులుగా తహసీల్దార్‌గావేణుగోపాల్, ఎంఈవో విజయ్‌కుమార్ కలెక్టర్‌చేతులమీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు.

కాసిపేట: తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో ఆలీం, కాసిపేట గనిపై మేనేజర్ అల్లావుద్దీన్, ఎస్‌ఐలు గంగారాం, అంజనేయులు, డాక్టర్ కిరణ్, ఓరియంట్‌సిమెంట్ కంపెనీలో కంపెనీ అధ్యక్షుడు సత్యవ్రత్‌శర్మ, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఓరియంట్ కంపెనీ క్రీడామైదానంలో డీఏవీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాపాట్ శంకర్‌ను సన్మానించారు.

నెన్నెల: ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, రేంజ్ కార్యాలయంలో అటవీక్షేత్రాధికారి గోవింద్‌చంద్ సర్దార్, ఎస్సై శ్యాంపటేల్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, డాక్టర్ దిలీప్, డాక్టర్ లక్ష్మణ్, ఏడీఏ ఇంతియాజ్ అహ్మద్ మువ్వన్నెల జెండాఎగురవేశారు. పార్టీ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు సాగర్‌గౌడ్, శైలెందర్‌సింగ్, గట్టు మల్లేష్, గణేష్‌సింగ్ జెండాఎగురవేశారు. నెన్నెల గ్రామపంచాయతీలో సర్పంచ్ తోట సుజాతశ్రీనివాస్ పతాకాన్ని ఆవిష్కరించారు.

కోటపల్లి: ఎస్‌ఐ సురేష్, ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ మహేంద్రనాథ్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఎంఆర్‌సీలో ఎంఈవో తిరుపతిరెడ్డి, ఏవో మహేందర్, హెచ్‌ఎం లావణ్య, కేజీబీవీలో హరిత, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ రవి, ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, ఏఈ వెంకటేశ్వర్లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. సర్వాయిపేట పాఠశాలలో విద్యార్థులకు గ్రామస్తులు గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేశారు. సర్పంచు వసంతకుమారి, హెచ్‌ఎం నాగేందర్, పాల్గొన్నారు.

భీమారం: తహసీల్దార్ విశ్వంభర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్‌ఐ రాజవర్ధన్, ఏవో మార్క్ గ్లాడ్‌స్టన్, హెచ్‌ఎం విక్రమ్ జెండా ఎగురవేశారు. బస్టాండ్ వద్ద చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, అంబేద్కర్ విగ్రహం వద్ద పోడేటి రవి, సర్పంచు గద్దె రాంరెడ్డి, కేజీబీవీలో ఎస్‌వో కనకలక్ష్మీ, జాతీయజెండాను ఆవిష్కరించారు.

మందమర్రిరూరల్: ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఏడీఈ రాజ్‌కుమార్, ఏఈ మౌనికలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే గ్రామాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాలల్లో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీటీసీ వేల్పుల రవి, ఎంపీపీ గుర్రం మంగశ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తాండూర్: తహసీల్దార్ రోహిత్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వ్యవసాయాధికారి కిరణ్మయి, వైద్యాధికారి కుమారస్వామి, ఎంఈవో ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సీఐ శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ దత్తుమూర్తి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీపీ ప్రణయ్‌కుమార్, జెడ్పీటీసీ బానయ్య, కోఆప్షన్ సభ్యుడు రహమత్‌ఖాన్, పాల్గొన్నారు. గోపాల్‌నగర్ కార్యదర్శి కళ్యాణపు వసంత ఉత్తమ కార్యదర్శిగా కలెక్టర్ సంతోష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

కన్నెపల్లి: తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావు, ఎంపీడీవో రాధాకిషన్, ఏవో శ్రీకాంత్, ఏపీఎం అశోక్, ఎస్‌ఐ నరేష్, ప్రధానోపాధ్యాయుడు రమేష్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

లక్షెట్టిపేట రూరల్: మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, తహసీల్దార్ రఘునాథ్ రావు, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, పార్టీల అధ్యక్షులు జెండాలు ఎగురవేశారు. ఎల్లారం కార్యదర్శి కొత్త సుజాత ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు.

పంగిడిలో హోరాహోరీగా కబడ్డీ పోటీలు

సిర్పూర్(యు), జనవరి 26: మండలంలోని పంగిడిలో కొద్దిరోజుల నుంచి జోరమ్మ తల్లి ఆలయంలో కొనసాగుతున్న కబడ్డీ పోటీలు జోరుగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా వివిధగ్రామాల నుంచి విచ్చేసిన కబడ్డీ జట్లు ఒకరితోనొకటి హోరాహోరీగా తలపడ్డాయి. ఈ సందర్భంగా ప్రేక్షకులు చప్పట్లు కొడుతూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. చివరికి పోటీలో మొదటి బహుమతిని వాంకిడి మండలం నిషాని, ద్వితీయ బహుమతిని లింగాపూర్ మండలం జారుగూడ, తృతీయ బహుమతిని లింగాపూర్ మండలంలోని బుగ్గగూడ, నాల్గో బహుమతిని పంగిడి జట్లు కైవసం చేసుకున్నాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు కుడ్మెత విశ్వనాథ్, కోయపుణ్ణెం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, సర్పంచ్ తోడ్సం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మొదటి బహుమతి అందుకుంటున్న నిషాని జట్టు

పురుగుల మందు తాగి బాలుడి మృతి


మధుకర్(ఫైల్)

ఆసిఫాబాద్, జనవరి 26: ఆసిఫాబాద్ మండలం మోవాడ గ్రామానికి చెందిన కుమరం మధుకర్(14) శుక్రవారం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుకర్ ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన ఆశ్రమఉన్నత బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గురువారం హాస్టల్ నుంచి ఇంటికి వెళ్లడంతో బాలుడి తల్లిదండ్రులు హాస్టల్ నుంచి ఇంటికి ఎందుకు వచ్చావని మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన బాలుడు ఇంట్లో ఉన్న పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108లో ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కాగజ్‌నగర్‌కు, అక్కడి నుంచి మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఒకరిపై కేసు నమోదు

వాంకిడి, జనవరి 26: మండలంలోని బంబార శివారులోని అటవీప్రాంతంలో కుందేళ్లను వేటాడేందుకు ఉచ్చులు అమర్చిన ఒకరిపై కేసునమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో అప్పలకొండ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బంబార అడవి శివారులో అటవీశాఖ అధికారులు రోజువారీగా గస్తీ నిర్వహిస్తుండగా శుక్రవారం ఉదయం అడవికి ఆనుకొని ఉన్న డోకే సంజీవ్ చేనులో కుందేళ్ల కోసం ఉచ్చులు బిగించి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకొని ఏర్పాటు చేసిన బంబార గ్రామానికి చెందిన డోకే సంజీవ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో లక్ష్మన్, సుమన్, పాల్గొన్నారు.

వన్యప్రాణులకు హాని కలిగించవద్దు

దహెగాం, జనవరి 26: వన్యప్రాణులకు హాని కలిగించ వద్దని ఎఫ్ఆర్వో నిజాముద్దీన్ అన్నారు. శుక్రవారం మండ లంలో గిరివెల్లి, లోహ, దిగిడ, రాంపూర్, ఖర్జి గ్రామాల్లో పులిదాడిలో మరణించిన పశువులకు పరిహా రాన్ని 15మంది రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరామరావు, డిప్యూటీ ఎఫ్ఆర్వో శ్రీధర్‌చారి, సర్పంచ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

దహెగాం, జనవరి 26: మండలంలోని బీబ్రాలో ఈ నెల 28నుంచి బండభవాని స్మారకక్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చనున్నట్లు సర్పంచ్ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమజట్లను నమోదు చేసుకోవాల న్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కౌటాల, జనవరి 26: యువత క్రీడల్లో రాణించాలని జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీస్టేడియంలో కోనేరు యువసేన ఆధ్వర్యంలో సూర్యభాయ్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపుఓటములు సహజమన్నా రు. కార్యక్రమంలో ఎంపీపీలు విశ్వనాథ్, నానయ్య, సర్పంచ్ మౌనీష్ తదితరులు పాల్గొన్నారు.











ముంపునకు గురవుతున్న పంటల పరిశీలన



అన్నారం బ్యారేజీ వద్ద కరకట్ట డిజైన్ చూస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు, జనవరి 26: మండలంలోని సుందరసాల సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన అన్నారం బ్యారేజీ వరదతో ముంపునకు గురవుతున్న భూములను శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులతో రైతుల సమక్షంలో కరకట్ట నిర్మాణాన్ని సమీక్షించారు. నాలుగేళ్ళుగా అన్నారం బ్యారేజీ వరద, కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో జరిగిన పంట నష్టంపై రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చెన్నూరు నుంచి హైద్రాబాద్‌కు ప్రారంభించిన లహరి లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి కోరారు. శుక్రవారం చెన్నూరు నుంచి హైద్రాబాద్‌కు ప్రారంభమైన బస్సును ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు ఫయాజుద్దీన్, చల్ల రాంరెడ్డి, సూర్యనారాయణ, బాపరెడ్డి, సత్యనారాయణరెడ్డి, అంకాగౌడ్, బషీరుద్దీన్, హేమంతరెడ్డి, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

జైపూర్, జనవరి 26 : మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, రైతు సంఘం కన్వీనర్ అంబల్ల రవిలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

నస్పూర్, జనవరి 26: ట్రస్మా జిల్లా మాజీ అధ్యక్షుడు రాజారెడ్డి గురువారం రాత్రి అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన స్వగ్రామం బెల్లంపల్లిలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతికి సంతాప సూచకంగా శనివారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్‌లు ఒక ప్రకటనలో కోరారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. రాజారెడ్డి మరణం తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం పాఠశాలలు బంద్ పాటించి నివాళులర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



విద్యార్థినిని సన్మానిస్తున్న గ్రామస్థులు, ఉపాధ్యాయులు

నెన్నెల, జనవరి 26: జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మైలారం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి గంట వైష్ణవిని శుక్రవారం గ్రామస్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ నెల 28 నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో నిర్వహించే జాతీయ పోటీల్లో అండర్-14 జట్టుకు వైష్ణవి ప్రాతినిధ్యం వహించనుంది. పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, పీఈటీ సాంబమూర్తి పాల్గొన్నారు.

పలువురు ఉద్యోగులకు ప్రశంసలు

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని పలువురు ఉద్యోగులకు కలెక్టర్ సంతోష్ ప్రశంస పత్రాలు అందించారు.



కలెక్టర్ నుంచి ప్రశంస పత్రం అందుకొంటున్న అదనపు కలెక్టర్ రాహుల్



ప్రశంస పత్రం అందుకొంటున్న డీటీవో కిష్టయ్య, ఏవో రాజేశ్వర్, తహసీల్దార్ సంధ్యారాణి



మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ, ఇంటలిజెన్స్ హెచ్‌సీ దిలీప్, డీటీ అంజలి

గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

- 30 నుంచి నియోజకవర్గస్థాయి సమావేశాలు - కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు



సమావేశంలో మాట్లాడుతున్న బాల్క సుమన్

నస్పూర్, జనవరి 26: గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అన్ని విభాగాల కమిటీలను నియమిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్కసుమన్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుతో కలిసి బాల్క సుమన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి క్యాకర్తలకు దిశానిర్ధేశం చేశారు. సుమన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలు బీఆర్ఎస్ పార్టీని ఓడించాయని, వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. 30న బెల్లంపల్లి, ఫిబ్రవరి 4న చెన్నూరు(ఎంఎస్ఆర్ గార్డెన్), 5న మంచిర్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి విస్తృతంగా ప్రచారం చేసి అందరూ పాల్గొనే విధంగా చూడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గెలుపోటములు కొత్తకాదని, ఓడినంత మాత్రాన కుంగిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను నెరవేర్చే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకం, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ మంజూరు చేస్తే వాటిని రద్దు చేయాలని చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. ఏం జరిగినా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు మానసికంగా సిద్ధంగా ఉండాలని, ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ సంబంధాలు, అనుబంధాలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, నాయకులు విజిత్‌రావు, ప్రభాకర్, లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు



బెల్లంపల్లి చౌరస్తాలో ఐలాండ్ వద్ద కలెక్టర్, అదనపు కలెక్టర్

ఏసీసీ, జనవరి 26: జిల్లాలోని మున్సిపాలిటీల ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీటాకీస్, బెల్లంపల్లి, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాల్లో నిర్మించిన ఐల్యాండ్‌లను డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్, డీఎఫ్‌వో శివ్‌ఆశిష్‌సింగ్, అదనపు కలెక్టర్ రాహుల్‌తో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి, సుందరీకరణలో భాగంగా లక్ష్మీటాకీస్ చౌరస్తాలో ప్రకృతి నేపథ్యం, బెల్లంపల్లి చౌరస్తాలో జాతీయ జెండా, త్రివిధ దళాల సైనికుల ప్రతిమలు, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాలో కుటీర పరిశ్రమలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేశామన్నారు. రూ. 1.55 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ఐల్యాండ్‌ల ద్వారా పట్టణానికి మరింత శోభ వస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మాజీ సైనికులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఢిల్లీ వేడుకల్లో మల్కేపల్లి విద్యార్థి



ఢిల్లీ వేడుకల్లో విద్యార్థి రాజు

కాసిపేట, జనవరి 26: ఢిల్లీలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చిక్రం రాజు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ నర్సింహా తెలిపారు. రాజు వివిధ సైన్స్ ప్రాజెక్టు పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాడని, ఇతని ప్రతిభను గుర్తించి ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం వచ్చిందన్నారు. మండలంలోని మారుమూల చౌడు గూడానికి చెందిన విద్యార్థి రాజు ఢిల్లీలో జరిగిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

మందమర్రిరూరల్, జనవరి 26: క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ అన్నారు. సారంగపల్లిలో జరుగుతున్న క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేత జట్టుకు ఎస్ఐ బహుమతులు అందించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం లభిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణించాలన్నారు. విజేత జట్టు నార్లాపూర్‌కు రూ. 20 వేలు, రన్నర్ కొత్తూరు జట్టుకు రూ. 10 వేల నగదు నిర్వహకులు అందించారు. కార్యక్రమంలో నిర్వహకులు చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు ఫిరోజ్, గుడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ జట్టుకు బహుమతి అందజేత

జైపూర్, జనవరి 26: టేకుమట్ల గ్రామంలో కళావతి వెంకటస్వామి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన విజేత జట్టుకు శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

రేపు కేతేశ్వర కంకాలమ్మ జాతర

జన్నారం, జనవరి 26: మండల కేంద్రంలో ఈర్ల గుట్టపైన స్వయంభుగా వెలిసిన కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో ఆదివారం జాతర జరగనుంది. ఆలయాన్ని ముస్తాబు చేశారు. కొన్నేళ్ళుగా కేతేశ్వర కంకాలమ్మ జాతర మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కేతేశ్వర కంకాలమ్మ, గణపతి, సరస్వతి, ఆంజనేయ స్వామి, నల్ల పోచమ్మ, నాగదేవత తదితర దేవతామూర్తులు కొలువై ఉన్నాయి. మహేంద్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం దేవతలకు పంచామృతాభిషేకం, సాయంత్రం నగర సంకీర్తన, ఆదివారం జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు మహారాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మహేంద్రులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నర్సింగరావు తెలిపారు.

మోసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

కాసిపేట, జనవరి 26: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉద్యోగాలను డబ్బులకు అమ్ముకుని మోసం చేసిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జీ కల్వల శరత్‌మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టి నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు కాజేసిన ఏజెన్సీలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: సీఐటీయూ

ఆసిఫాబాద్/చింతలమానేపల్లి, జనవరి 26: మోదీ కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ వచ్చే నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుల మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత విధానాలను దిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవవాలని, ప్రభుత్వ వైఫల్యాలనుపై చార్జిషీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేయాలని, సమ్మెలో భాగంగా భారత్‌బంద్ నిర్వహించాలనికోరారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, శ్రీకాంత్, ఆనంద్, కృష్ణమాచారి, రాజ్‌కుమార్, రాజు, సమ్మయ్య, మలశ్రీ, నాయకులు శారద, గౌరుబాయి, తారబాయి, వనిత, విమల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌కు పంగిడి మాదర విద్యార్థి

తిర్యాణి, జనవరి 26: మండలంలోని పంగిడిమాదర ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి టెకం సాయిప్రసాద్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌పోటీల్లో మంచిప్రతిభ కనబర్చి వచ్చే నెల 14నుంచి 8వరకు గుజరాత్‌లోని అహ్మదాబాదులో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గోపాల్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థి సాయిప్రసాద్‌ను ఉపాధ్యాయుడు లక్ష్మణ్, సర్పంచ్ జంగు, ఎంపీటీసీ కేశవరావు, ఎస్ఎంసీ చైర్మన్ మారుతిరావు తదితరులు అభినందించారు.

జాతరలో దుకాణాల నిర్వహణకు వేలం

వాంకిడి, జనవరి 26: మండలకేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో మార్చి8న జరుగనున్న శివకేశవ జాతరలో దుకాణాల నిర్వహణకు శుక్రవారం శివాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మండలంలోని ఖమాన గ్రామానికి చెందిన నాగోసే భీమ్‌రావు రూ.3.73లక్షలకు వేలం పాట దక్కించుకున్నారు. ఈవేలం పాట కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్, సర్పంచు బండెతుకారాం, ఉపసర్పంచు పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ లెక్చరర్‌గా చంద్రయ్య

వాంకిడి, జనవరి 26: వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ చంద్రయ్య శుక్రవారం గణతంత్ర వేడుకల సందర్భంగా కలెక్టర్ హేమంత్ బోర్కడే చేతుల మీదుగా ఉత్తమ జిల్లా లెక్చరర్‌గా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాలలో ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

బెజ్జూరు, జనవరి 26: మండలంలోని సలుగుపల్లి గ్రామానికి చెందిన దుర్గం తిరుపత(40) అనే వివాహిత శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై విక్రం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతకి సంతానం కలగకపోవడంతో మతిస్థిమితం కోల్పోయింది. దీంతో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి భర్త జయరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ రాగి తీగ, ఆయిల్ చోరీ

దహెగాం, జనవరి 26: మండలంలోని ఇట్యాల గ్రామ సమీపంలో పంటపొలాలకు సంబంధించినవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని ఆయిల్, రాగి తీగలు చోరీకి చేసినట్లు రైతు సందెలభగవంత్ శుక్రవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సనత్‌కుమార్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాగజ్‌నగర్, జనవరి 26: కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్టు వివరించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. తెల్లరంగు చొక్కా, బూడిద రంగుప్యాంటు ధరించి ఉన్నట్టు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 35సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతదేహాన్ని సిర్పూరు(టి) మార్చురీలో భద్రపరిచినట్టు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.



కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు..



ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట: జీఎం సంజీవరెడ్డి



వేడుకల్లో మాట్లాడుతున్న జీఎం బి సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జనవరి 26: ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి అన్నారు. జీఎం కార్యాలయంతోపాటు నాగార్జునకాలనీలోని ప్రాణహిత స్టేడియంలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ 133 ఏళ్ల సింగరేణి చరిత్రలో లక్షల టన్నుల బొగ్గును వెలికి తీశామన్నారు. రానున్న రోజుల్లో 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిచేసి, రూ.40వేల కోట్ల టర్నోవర్ చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులు, అధికారులను సన్మానించారు. సింగరేణి, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

యూనియన్ల ఆధ్వర్యంలో వేడుకలు..

శ్రీరాంపూర్, జనవరి 26: పలు యూనియన్ల ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నర్సయ్య భవన్‌లో ఏరియా కార్యదర్శి బాజీసైదా జాతీయ జెండాను ఎగురవేశారు. హెచ్‌ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేయగా, కేంద్ర కార్యదర్శి గోళ్ల సత్తన్న, బ్రాంచ్ కార్యదర్శి వి అనిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, ఏరియా కార్యదర్శి అన్‌రెడ్డి సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేయాలి

- మందమర్రి జీఎం మనోహర్



ఉత్తమ కార్మిక కుటుంబాలను సన్మానిస్తున్న జీఎం

మందమర్రి టౌన్, జనవరి 26: సంస్థ అభివృద్ధి కోసం ఉద్యోగులు, అధికారులు అనే తేడాలేకుండా అందరూ అంకిత భావంతో పనిచేస్తే ప్రగతి కుసుమాలు విరబూస్తాయని జీఎంమనోహర్ అన్నారు. పట్టణంలోని సింగరేణి పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా ఎస్‌అండ్‌పీసీ గౌరవవందనం స్వీకరించారు. అనంతరం కార్మికులు, కార్మిక నాయకులు, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. సంస్థను దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు కృషిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, గుర్తింపు సంఘంబ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు పైడీశ్వర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, తదితరులు హాజరయ్యారు. గనులు, డిపార్టుమెంట్ల నుంచి ఎంపికైన ఉత్తమ కార్మికులను, కుటుంబాలను ఘనంగా సన్మానించి అవార్డులను ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

జైపూర్, జనవరి 26: జైపూర్‌లోని ఎస్టీపీపీలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈడీ బసివిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వరంగంలో నడిచే విద్యుత్‌కేంద్రాలతో పోల్చుకుంటే ఎస్టీపీపీ పనితీరు అద్భుతంగా ఉందన్నారు. ఎస్టీపీపీని దేశంలోనే అగ్రగామి విద్యుత్‌కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఏజీఎం(సివిల్ కె సత్యనారాయణ ప్రసాద్, ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికైన జూనియర్ అకౌంటెంట్ డి రాయమల్లు, వేణు(సివిల్ డిపార్టుమెంట్)ను సన్మానించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీ నిసారుద్దీన్‌కు బహుమతులు అందించారు.

డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

మందమర్రి టౌన్, జనవరి 26: సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్ తెలిపారు. వారు మాట్లాడుతూ మెడికల్ ఫిట్ పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరడానికి వేయిటింగ్ లిస్టులో ఉన్న ఉద్యోగులను వీలైనంత త్వరగా విధుల్లోకి తీసుకోవాలన్నారు.



కోల్ ఇండియా హాకీ జట్టుకు సీఎండీ అభినందన



హాకీ జట్టును అభినందిస్తున్న సీఎండీ

మందమర్రి టౌన్/శ్రీరాంపూర్, జనవరి 26: ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన కోల్ ఇండియా హాకీ పోటీల్లో సింగరేణి క్రీడాకారులు మంచిప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారు. దీంతో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో హాకీ విజేత క్రీడాకారులను, స్పోర్ట్స్‌సూపర్వైజర్లను సీఎండీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియా హాకీ పోటీల్లోసింగరేణి జట్టు విజేతగా నిలవడం గర్వంగా ఉందన్నారు. పతకాలు సాధించి సింగరేణిపేరు నిలబెట్టే క్రీడాకారులకు యాజమాన్యం వెన్నుతట్టి ప్రోత్సహిస్తుం దన్నారు.

కోల్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యవర్గం

రామకృష్ణాపూర్, జనవరి 26: సింగరేణికాలరీస్ కోల్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ అండ్‌డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బెల్లంపల్లి రీజియన్‌కమిటీని ఎన్నుకున్నట్లు సీపీఐజిల్లాకార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఒకప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుడు రామడుగు లక్ష్మణ్, రీజియన్ అధ్యక్షుడిగా బోగే ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల దాసు, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, రవి, సలీం, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి పాల్ తదితరులను ఎన్నికయ్యారు.

బెల్లంపల్లి ఏరియా మనుగడకు కృషిచేద్దాం: జీఎం

రెబ్బెన, జనవరి 26: బెల్లంపల్లి ఏరియా మనుగడకు సమష్టిగా కృషి చేద్దామని ఏరియా జీఎం రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గోలేటి టౌన్‌షిప్‌లోని శ్రీభీమన్న స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. సంస్థ పురోగతికి అంతా కృషి చేయాలన్నారు. ఉత్తమ కార్మికులను ఘనంగా సన్మానించారు.



మంచిర్యాలలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అన్ని వర్గాల సంక్షేమానికి
ప్రభుత్వం కృషి



● గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ బదావత్ సంతోష్ ● జిల్లా వ్యాప్తంగా వేడుకలు ● జెండా ఎగురవేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 26: అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సామ్యవాద, లౌకిక, గణతంత్ర దేశంగా నిలిపేందుకు ప్రధాన భూమిక పోషించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు మనందరికి పండగ రోజు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచిత పోరాటం సాగించి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు, పోరాట యోధులకు, రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పిస్తున్నా మన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనే లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చే కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం 6 గ్యారంటీల్లో ఇప్పటికే 2 గ్యారంటీ లను అమలు చేసిందన్నారు. మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంలో జిల్లాలో ఇప్పటి వరకు 13,62, 176 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. రూ.500లకే రాయితీ సిలిండర్, ప్రతి మహిళకు రూ.2,500 అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రజాపాలనలో 2,58,213 దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్‌లో నమోదు చేశామన్నారు. గృహజ్యోతి కింద ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హత గల వారికి రూ.5 లక్షలు అందించేందుకు త్వరలోనే కార్యా చరణ విడుదల చేసేదుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతుబంధు ద్వారా 2023 యాసంగిలో 95,628 మంది రైతులకు రూ. 48 కోట్లు జమ చేశామని, 40 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల బీమా కల్పించామన్నారు. సహ కార శాఖ ద్వారా 129 మంది కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేసి యాసంగిలో 75,466 మెట్రిక్ టన్నులు, వానా కాలంలో 48,880 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామ న్నారు. మార్కెటింగ్ శాఖ ద్వారా జిల్లాలోని 3 పత్తి కొను గోలు కేంద్రాల ద్వారా 2,00,580 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించామన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 2.20 లక్షల మంది కార్డుదారులకు ప్రజాపంపిణీ ద్వారా వస్తువులు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలో భారీ, మధ్య తరహా చిన్న నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయానికి సాగు నీరందిస్తున్నామన్నారు. జిల్లాలో 1078 పాఠశాలల్లో 2,361 మంది ఉపాధ్యాయుల ద్వారా 1.24 లక్షల మంది విద్యార్థులకు బోధన, 5 ఆదర్శ పాఠశాలల్లో 3,230మంది, 18 కస్తూర్బా విద్యాలయాల్లో 4,500 విద్యార్థులు చదువుతున్నారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 సామాజిక ఆరోగ్యకేంద్రాలు, 4 బస్తీ దవాఖానాలు, 100 పల్లె దవాఖానాలు వైద్య సేవలందిస్తున్నాయన్నారు. 9 ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 279 ఆరోగ్య మహిళ క్లినిక్‌లు నిర్వహిస్తూ 15,315 మంది మహిళలకు వైద్య పరీక్షలు, 6,125 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందించామన్నారు. జిల్లాలోని 24 వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా 6,380 పోషక ఆహార కిట్లను గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత తగ్గించడానికి అందిం చామన్నారు. అందరికి ఆరోగ్యం అనే నినాదంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 1,672 రకాల వైద్య సేవలను అర్హులైన లబ్ధిదారులకు రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందించి 126 రకాల చికిత్సలకు సంబంధించి సంవత్సరం పాటు ఉచితంగా మందులు అందించామన్నారు. 2023-24లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోడు సాగు చేసుకుంటున్న 2,403 మంది రైతులను గుర్తించి 5024 ఎకరాల భూములకు పట్టాలను అందించామన్నారు. అదనపు కలెక్టర్‌లు రాహుల్, మోతిలాల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎఫ్‌వో శివ్‌ఆశిష్ సింగ్, ఆర్డీవో రాములు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అధికారులు శేషాద్రి, సంపత్ కుమార్, నరేందర్, రాజేశ్వర్, కిష్టయ్య, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు

అవార్డులు అందుకున్న ఉత్తమ అధికారులు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారులకు కలెక్టర్ బదావత్ సంతోష్ అవార్డులు అందించారు. అదనపు కలెక్టర్ రాహుల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిడాం దత్తు, ఆర్డీవో రాములు, డీటీవో కిష్టయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ హన్మంతరెడ్డి, ఎఫ్ఏసీ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినీత, జిల్లా ఫిషరీస్ అధికారి సత్యనారాయణ, జిల్లా ఎంప్లాయింట్ అధికారి వెంకటరమణ, ఏవో పిన్న రాజేశ్వర్, సూపరింటెండెంట్ మధుసూదన్, నాయబ్ తహసీల్దార్ బొమ్మ కవిత, సీనియర్ అసిస్టెంట్‌లు జ్యోతి, సతీష్‌కుమార్, హర్షన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్‌లు లక్ష్మీకాంత్, వాజి ద్, కంప్యూటర్ ఆపరేటర్ రూపేష్, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, మెడికల్ అధికారులు శ్రావ్య, సునీల్‌కుమార్, స్టాఫ్‌నర్సు సంపూర్ణ, ఫార్మాసిస్టు సమతలతోపాటు పలు వురికి అవార్డులు అందజేశారు.

ఆకట్టుకున్న పోలీసు కవాతు

బెల్లంపల్లి ఏఆర్ ఏసీపీ మల్లికార్జున్, కమాండెంట్ వామ న్‌రావు ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించగా అందర్ని ఆకట్టుకుంది. అలాగే పలు పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. దేశభక్తి గీతాలపై చేసిన నృత్య ప్రద ర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థు లకు కలెక్టర్ సంతోష్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

గణతంత్ర వేడుకల్లో గ్రామీణాభివృద్ధి, మత్స్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఏసీసీ: మంచిర్యాల జిల్లా కేంద్రంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జీ ఉపనిషద్వాని, న్యాయవాదులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, ఫ్లోర్‌లీడర్ రావుల ఉప్పలయ్య, వసుంధర, కొండ చంద్రశేఖర్ పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జైన్, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ మారుతి ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఉప్పలయ్య, నల్ల శంకర్, సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు , కాంగ్రెస్ నాయకుడు నీలకంటేశ్వర్‌రావు జన్మభూమి నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేని శంకర్ పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.

రామగుండం కమిషనరేట్ హెడ్ క్వార్టర్‌లో సీపీ రెమా రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో రెడ్డికాలనీలో పట్టణాధ్యక్షుడు వైద్య భాస్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. సదానందం, విజయ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల్లో త్రివర్ణ పతాకాలు రెప రెపలాడాయి. సీఐ సంజీవ్, డిప్యూటీ తహసీల్దార్ సనత్, కమిషనర్ రమేష్‌లు జెండాలను ఎగురవేశారు. సీసీసీ కార్నర్ వద్ద డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నస్పూర్ కాలనీ, గోదావరి కాలనీల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, మిర్యాల రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్యలు జెండాలను ఎగురవేశారు.

బెల్లంపల్లి: గణతంత్ర వేడుకలు బెల్లంపల్లిలో ఘనంగా జరిగాయి. మున్సిపల్, కాంగ్రెస్ కార్యాలయం, కాల్‌టెక్స్ ఏరియాలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జెండాలను ఆవిష్కరించారు. ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ సదయ్య, పోలీస్‌స్టేషన్‌లో సీఐలు, ఎస్ఐలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పాఠశా లలు, కళాశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాంటా చౌరస్తా జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో కాంటా చౌరస్తా వద్ద నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు ఉదయం 8 గంటలకు పట్టణంలోని మూడు ప్రధాన కూడళ్ల వద్ద మైకుల ద్వారా జాతీయ గీతం వస్తుందని, ఆ సమయంలో అందరూ జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని గౌరవించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచందర్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, నాయకులు ముని మంద రమేష్, నాతరి స్వామి, బండి ప్రభాకర్, పాల్గొన్నారు.

వేమనపల్లి: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో లక్ష్మయ్య, తహసీల్దార్ సదానందం, వైద్యుడు రాకేష్, ఎస్ఐ సుబ్బారావు జాతీయ జెండాలను ఎగురవేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, కార్యదర్శులు జాతీయ పతాకం ఎగురవేశారు. ఎంపీపీ కోలి స్వర్ణలత, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, సర్పంచులు కుబిడె మధుకర్, గాలి మధు, ఏపీవో సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఉత్తమ అధికారులుగా మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణలు కలెక్టర్ సంతోష్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

జైపూర్: ఎంపీపీ గోదారి రమాదేవి, తహసీల్దార్ రమేష్, ఏవో మార్క్‌గ్లాడ్‌స్టన్, ఏపీఎం రాజ్‌కుమార్, ఏసీపీ మోహన్, కేజీబీవీలో ఎస్‌వో ఫణిబాల, వార్డెన్ సుధాలక్ష్మీ, హెచ్‌ఎం ఆలిస్‌మాధుర్యలు జెండా ఆవిష్కరించారు. ఏసీపీ మోహన్ నోటు పుస్తకాలు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎస్ఐ ఉపేందర్, వైస్ ఎంపీపీ రమేష్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లోని త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో మల్లేషం, ఎస్సై ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు లింగన్న, సురేష్, ఏఈ రాయ నర్సు, ఏవో అంజిత్‌కుమార్, గూడెం ఈవో శ్రీనివాస్, ఐకేపిలో ఏపిఎం బ్రహ్మయ్య, పశువైద్యశాల ధన్‌రాజ్, కస్తూర్బా విద్యాలయంలో ఎస్‌వో మంజుల, కళాశాలలో ప్రిన్సిపాల్ శోభ, వైద్యులు సతీష్, కాంత్రి, ఎఫ్ఆర్‌వో సుష్మరావు జాతీయ జెండాలను ఎగుర వేశారు. తహసీల్దార్ సంధ్యారాణి కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

భీమిని: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ బికర్ణ దాస్, ఎంపీడీవో జవ హర్‌లాల్, ఎస్సై ప్రశాంత్, ఏపీఎం ప్రకాష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ, వ్యవసాయశాఖ కార్యాలయంలో విజయ్, పశువైద్యశాలలో సందీప్, గ్రంథాలయంలో సంగర్స్ రామారావు, కస్తూర్బా పాఠశాలలో కవిత, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ రాజేశ్వరిలక్ష్మణ్, జెడ్పీటీసీ గంగక్క, వైస్ ఎంపీపీ మధు, కోఆప్షన్ ఆరీఫ్, డీటీ అంజయ్య, ఆర్ఐ వెంకటేష్, ఎంపీఓ సఫ్దార్ అలీ, ఏపీఓ భాస్కర్ రావు, డైరెక్టర్ అనంద్ గౌడ్, కార్యదర్శులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ మల్లికార్జున్, సీఐ వాసుదేవరావు, కమిషనర్ గంగాధర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రామాంజనేయులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దుగ్నేపల్లిలోని పాఠ శాలల విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో బ్యాగులు, పుస్తకాలు, క్రీడా సామగ్రిని అందజేశారు. హెచ్‌ఎం శంకర్‌రావు, పాల్గొన్నారు.

హాజీపూర్: తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో ఎంఏ హై, ఎస్ఐ నరేష్ కుమార్, హాజీపూర్ మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో డీటీవో కిష్టయ్య, ఆయా గ్రామాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గుడిపేట 13వ బెటాలియన్‌లో కమాండెంట్ జమీల్ భాష జాతీయ జెండాను ఆవిష్కరించారు. బెటాలియన్‌లో సేవా పతకాలకు ఎంపికైన వారికి పతకాలను అందజేశారు. ఏఆర్ఎస్ఐ ప్రకాష్, సదాశివ్, గంగాధర్, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్, సతీష్‌కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, సతీష్, ఆర్ఐలు శ్రీనివాస్, మారుతి, కుమారస్వామి, కానిస్టేబుళ్లు మల్లేష్, మనోహర్‌లు పతకాలను అందుకున్నారు.

మందమర్రి టౌన్: పట్టణంలో గణతంత్ర వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతోపాటు కళాశాలలు, పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. మూడో జోన్, ఫిల్టర్ బెడ్, పాలచెట్టు ఏరియాల్లో జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్‌లు ఆవిష్కరించారు. పీసీసీ సభ్యుడు నూకల రమేష్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, అధ్యక్షురాలు గడ్డం రజిని, మండ భాస్కర్, రమేష్, బత్తుల రమేష్, సట్ల రవిందర్ పాల్గొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సంజయ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. వాసాల సంపత్, తిరుపతి, రాజేష్ పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయంలో బ్రాం చి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్‌లు ఆవిష్కరించారు. పట్టణంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు మొయ్య రాంబాబు జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు జె రవిందర్, మేడిపెల్లి సంపత్, ఒ రాజశేఖర్‌లు ఆవిష్కరించారు. ఐఎన్టీయూసీ కార్యాలయంలో కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై చంద్రకుమార్‌లు ఆవిష్కరించారు. డా. రమేష్, కమిషనర్ రాజు, సింగరేణి పాఠశాలలో పీఎం శ్యాంసుందర్ జెం డాలను ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావికంటి వెంకటేషం, వ్యాపార కమిటీ అధ్యక్షుడు తమ్మి శెట్టి విజయ్, మంద తిరుమల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చందర్ జెండా ఆవిష్కరించారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్




జెండా ఎగురవేస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాసులు



గుడిపేట బెటాలియన్‌లో జెండా ఎగురవేస్తున్న కమాండెంట్ సయ్యద్ జమీల్ భాషా



జెండా వందనం చేస్తున్న రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



నస్పూర్‌లో జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుమన్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు



మంచిర్యాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



శ్రీరాంపూర్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



బాలుర పాఠశాల మైదానంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద జాతీయ జెండాతో విద్యార్థులు



బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్



జన్నారంలో మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్



మంచిర్యాలలో జెండాను ఎగురవేస్తున్న కొక్కిరాల సురేఖ



మందమర్రిలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి



మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషనర్ మారుతి ప్రసాద్